నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# మెదక్

ఆదివారం 19 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 19, 2023
MEDAK
పేజీలు PAGES : 12






'చేర్యాల చైతన్యవంతమైన ప్రాంతం. ఈ ప్రాంతమంటే నాకెంతో ఇష్టం. నేను చేర్యాలలోనే హిందీ భాష నేర్చుకున్నా. ఇక్కడ నాకు దోస్తులున్నరు.. బంధువులున్నరు. ఉద్యమ సమయంలో బచ్చనపేటకు వస్తే నీళ్లు లేక ఎండిన చెరువును చూస్తే బాధేసింది. ఇప్పుడు ఇక్కడి చెరువుల్లో నిండుగా నీళ్లు, పచ్చని పంటలను చూస్తే సంతోషంగా ఉంది. మా పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎందుకో రందిపడుతుండు. పొన్నాల లక్ష్మయ్య దీవెన.. ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆశీర్వాదంతో ఇంతపెద్ద సభను చూసిన తర్వాత పల్లా గెలుపు ఖాయమైంది.'

– చేర్యాల సభలో సీఎం కేసీఆర్

# చేర్యాలను డివిజన్ చేస్తం

## చేర్యాల చైతన్యవంతమైన ప్రాంతం

- ఈ ప్రాంతమంటే నాకెంతో ఇష్టం
- చేర్యాలలోనే హిందీ విశారద పాసైన
- ఇక్కడే హిందీ నేర్చుకుని బాగా మాట్లాడుతున్న
- ఉద్యమ సమయంలో బచ్చనపేట చౌరస్తాలో ఏడ్చిన
- బచ్చన్నపేట చెరువులో చారెడు నీళ్లు లేకుండే..
- నేడు చెరువులు నిండుకుండను తలపిస్తున్నాయి
- మన నెత్తి మీదనే మల్లన్నసాగర్ ఉంది..
- రంగనాయకసాగర్ నుంచి ధూళిమిట్టకు నీళ్లొస్తున్నాయి..
- ప్రభుత్వ పథకాలపై గ్రామాల్లో చర్చపెట్టండి
- యాదన్న గౌరవించి సపోర్టు చేసిండు.. యాదన్నకు, పొన్నాలకు ధన్యవాదాలు
- మా రాజేశ్వర్‌రెడ్డి ఎందుకో రందిపడుతుండు
- ఇయాళ మనస్సుకు చాలా తృప్తి ఉంది..
- చేర్యాల ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు

లోపలి పేజీల్లో..



చేర్యాలలో శనివారం నిర్వహించిన బీఆర్ఎస్ 'ప్రజా ఆశీర్వాద సభ' విజయవంతమైంది. కనీవినీ ఎరుగని రీతిలో సభకు జనం పోటెత్తారు. భారీగా వచ్చిన జనాన్ని ఉద్దేశించి సీఎం కేసీఆర్ 42 నిమిషాల పాటు మాట్లాడి ఈ ప్రాంత ప్రజలకు భరోసా కల్పించారు. చేర్యాల కాడ ఒక సభ పెడితే సాలు సార్ అని పల్లా రాజేశ్వర్‌రెడ్డి తనను ఇక్కడికి రప్పించారని, తీరా ఇక్కడికి వచ్చిన తర్వాత జనం మధ్యన నిలబెట్టి ఈ కళాశాల, ఆ కళాశాల కావాలని అడుగుతున్నాడని అని చెప్పారు. ఎమ్మెల్యే కాకముందే నియోజకవర్గ సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి తపన పడే ఇట్లాంటి మంచి నాయకుడు ఉండాలె అంటూ పల్లాపై సీఎం ప్రశంసల జల్లు కురిపించారు. రెవెన్యూ డివిజన్ కావాలని మీరంతా కోరుతున్నారని, దానికోసం రంది పడుతున్నారని తెలిసిందని, పల్లా రాజేశ్వర్‌రెడ్డిని గెలిపిస్తే నెల రోజుల్లోనే రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్‌లో మరిన్ని కళాశాలలు కూడా వస్తయ్ అని భరోసా ఇచ్చారు.

–సిద్దిపేట, నవంబర్ 18 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

3 గంటలు కరెంటు చాలంటున్న కాంగ్రెస్ కావాలా.. 24గంటల కరెంటు ఇచ్చే కేసీఆర్ ప్రభుత్వం కావాలో ప్రజలు తేల్చుకోవాలని మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. శనివారం చిన్నశంకరంపేట, నార్సింగి మండలాల్లోని పలు గ్రామాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కోర్విపల్లిలో సూపర్ స్పెషలిటీ దవాఖాన కట్టిస్తానని గత ఎన్నికల్లో మైనంపల్లి ఇచ్చిన హామీ ఏమైందని ఆమె ప్రశ్నించారు. అప్పుడు ప్రజలను తప్పు దోవ పట్టించి, ఇప్పుడు కొడుకు కోసం మళ్లీ అదే దారిలో ఆయన వస్తున్నాడని, ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. - చిన్నశంకరంపేట/ చేగుంట, నవంబర్ 18

# కాంగ్రెస్‌కు ఓటేస్తే చీకట్లు

## కాంగ్రెస్‌తో కరెంటు కష్టాలు.. బీఆర్ఎస్‌తో 24గంటల కరెంట్

- 11 సార్లు కాంగ్రెస్‌కు ఓటేస్తే ఏం చేశారు?
- కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు నమ్మొద్దు
- తండాలను పంచాయతీలుగా చేసినం
- కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రైతుబంధు, రైతుబీమా, ఉచిత కరెంటు ఇవ్వడం లేదు?
- అసైన్డ్ భూములకు పట్టాలిస్తాం..
- సౌభాగ్యలక్ష్మి పథకంలో మహిళలకు నెలకు రూ.3000, రూ.400లకే గ్యాస్ సిలిండర్.
- మరోసారి ఆశీర్వదిస్తే.. మరింత అభివృద్ధి చేస్తా..
- కోర్విపల్లిలో సూపర్ స్పెషలిటీ దవాఖాన ఎక్కడికి పోయింది?
- బీఆర్ఎస్ మెదక్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి
- చిన్నశంకరంపేట, నార్సింగి మండలాల్లో ఎన్నికల ప్రచారం

12



ప్రచారంలో మాట్లాడుతున్న పద్మాదేవేందర్‌రెడ్డి

# కాంగ్రెస్‌ను నమ్మితే అభివృద్ధికి బ్రేక్

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బతుకులు ఆగమే..



హసన్‌మహమ్మద్ పల్లి గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న చంటి క్రాంతి కిరణ్

- బూటకపు హామీలు నమ్మవద్దు
- సీసీ రోడ్లు, ప్రత్యేక పంచాయతీలతో తండాలు
- తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- అందోల్ బీఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరణ్

3